ప్రభుత్వ దవాఖానల్లో నిరంతర విద్యుత్

కలెక్టర్ సత్యశారద

మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్, ఫిబ్రవరి 4: ప్రభుత్వ దవాఖానల్లో వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆమె ఎన్పీడీసీఎల్, ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్లతో నిరంతర విద్యుత్ సరఫరాకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఎంజీ ఎం దవాఖానలో జనరేటర్లను ఆటో మోడ్‌లో ఉంచాలన్నారు. అలాగే, జనరేటర్ల నిర్వహణ, పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అలాగే, జిల్లాలోని ప్రభుత్వ సీకేఎం ప్రసూతి, ప్రాంతీయ కంటి దవాఖానలతోపాటు ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యశాలలో జనరేటర్లు ఏర్పాటు చేసేందుకు ప్రతినపాదనలు అందించాలన్నారు. సమీక్షలో ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్‌రావు, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, సూపరింటెండెంట్లు కిశోర్, పద్మావతి, ఆర్ఎంవోలు మురళి, వంశీప్రియ, సత్యజిత్ పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐ లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

గ్రామస్తులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ముప్పు కృష్ణ

నల్లబెల్లి, ఫిబ్రవరి 4: ఎఫ్‌సీఐ బియ్యం లారీలను గ్రామస్తులు సోమవారం అర్ధరాత్రి అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. గుండ్లపహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎఫ్‌సీఐ గోదాములు నిర్మించింది. గతంలో గుండ్లపహాడ్ జీపీ పరిధిలో బజ్జుతండా ఉండేది. కేసీఆర్ ప్రభుత్వం బజ్జుతండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో ఎఫ్‌సీఐ గోదాముల నుంచి బియ్యం బస్తాల లోడ్‌తో లారీలు బజ్జుతండా మీదుగా ప్రయాణించడం వల్ల తారురోడ్డు ధ్వంసం అవుతున్నది. అయితే, ఎఫ్‌సీఐ నుంచి ఏటా రూ. 1.10 లక్షలు గుండ్లపహాడ్ పీజీకి పన్నుల రూపకంగా చెల్లిస్తున్నారు. అయితే, తమ తండా ప్రత్యేక జీపీగా ఏర్పడినందున సగం ట్యాక్స్ బజ్జుతండా గ్రామ పంచాయతీకి చెల్లించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు లారీలను అడ్డుకున్నారు. అదనపు కలెక్టర్ ఆదేశాలతో తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో నర్సింహమూర్తి గ్రామానికి చేరుకొని తండావాసులతో మాట్లాడారు. ట్యాక్స్ వివాదం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

డీఈవో ఇష్టారాజ్యం

గిర్మాజీపేట, ఫిబ్రవరి 4: జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏపీవోగా పని చేస్తున్న ఆర్ రాజగోపాల్‌రెడ్డితోపాటు జూనియర్ అసిస్టెంట్ కే మనోజ్‌కుమార్‌ను వెంటనే రిలీవ్ చేయాలని ఈ నెల ఒకటో తేదీన కలెక్టర్ సత్యశారద ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 31న కలెక్టరేట్‌లో డీఈవో కార్యాలయ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో రాజగోపాల్ రెడ్డిపై వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు చేసిన ఆరోపణ నేపథ్యంలో ఏపీవోను వెంటనే రిలీవ్ చేసి 24 గంటల్లో రిపోర్టును అందజేయాలని కలెక్టర్ ఉత్తర్వుల్లో ఆదేశించారు. ఆమె ఆదేశాలను బేఖాతర్ చేసిన డీఈవో జూనియర్ అసిస్టెంట్ మనోజ్‌కుమార్‌ను రిలీవ్ చేయగా రాజగోపాల్‌రెడ్డిని ఇప్పటివరకు రిలీవ్ చేయకపోవడంలో ఉన్న మతలబేంటో నని పలువురు చర్చించుకుంటున్నారు.

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
M.A.C.M.A. No. 1 of 2021
Between:-
Kumabam Sudhakar Reddy @ Sudhakar, S/o. Narsi Reddy, aged. 51 years, Occ; Agriculture, R/o. Beerishettigudem village, Narimhulapet Mandal, Warangal District, presently residing at A.C. Reddy Nagar, Shivanagar, Warangal City and District. ....Appellant/Petitioner.
AND
1). Kunduru Niranjan Reddy S/o. Venkat Reddy, Age: Major, Occ:Owner of the Crime vehicle, R/o. H.No. 7-2-40, Hanamkonda, Warangal City and District and 3 others. ....Respondent.
Take notice that, my client Sri. Kumabam Sudhakar Reddy @ Sudhakar, filed a M.A.C.M.A. No. 1 of 2021, before Hon'ble High Court at Hyderabad with a prayer to enhance the awarded amount taking into consideration of the principle of just compensation in M.V.O.P. No. 971 of 2011, on the file of the Hon'ble Motor Accidents Claims Tribunal-cum-VIII-Additional District Judge (FTC), at Warangal, the Hon'ble High court ordered notice for your appearance either in person or through counsel, on or before 19-02-2025, otherwise the case will be decided in accordance with Law, hence this notice.
"As per Hon'ble High Court Order"
K.VENUMADHAV, Advocate
High Court for the State of Telangana,
R/o. H.No.11-9-209 (New), (11-9-88/5 Old) Anasuya Nilayam, Road No. 2-B, Laxminagar Colony, Kothapet, Hyderabad-035, Cell No: 9848111310, 040-24140312.

జిల్లాస్థాయి యువజన క్రీడోత్సవాలు

కరీమాబాద్, ఫిబ్రవరి 4: జిల్లాస్థాయి యువజన క్రీడోత్సవాలను రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు జిల్లా అధికారి చింతల అన్వేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7, 8న ఓసిటీ క్రీడా మైదానంలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని తాలూకా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచి, 15 నుంచి 29 ఏళ్లలోపు వారికి ఈ పోటీల్లో పాల్గొనే అర్హత ఉంటుందన్నారు. యువకులకు వాలీబాల్, రన్నింగ్, షెటిల్ సింగిల్స్ పోటీలు నిర్వహిస్తామని, యువతులకు కబడ్డీ, రన్నింగ్, షెటిల్ సింగిల్స్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వివరాలకు 9908 069469, 9502449469 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUILDING FOR SALE

★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. Contact: 9949912347, 999896 12347, 63025 53816.
NTW-332462

CHANGE OF NAME
I, RKMOURYA GHANAPURAM S/o. RAMASWAMY R/o. H.No. 20-98/A1, Jai Bheem Nagar. Thorrur municipality and Mandal. Mahabubabad district. Changed my name from GANAPURAM RAMAKRISHNA, S/o. RAMASWAMY to RKMOURYA GHANAPURAM S/o RAMASWAMY for all purposes.

CHANGE OF NAME
I, SYEDA MAHEK, W/o. SYED SADIQ R/o. H.No. 3-9, Madipally Village of Thorrur Mandal. Mahabubabad district. Changed my name from THIRUNAGARI YAMUNA D/o. THIRUNAGARI VIDYASAGER, to SYEDA MAHEK, W/o. SYED SADIQ for all purposes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

దొంతి అధికార అసమ్మతి పక్షమా?

- నర్సంపేట మున్సిపాలిటీలో ఏకపక్షంగా గ్రామాల విలీనం
- గ్రామసభలు లేకుండానే విలీన ప్రక్రియ
- ఎంపీటీసీ స్థానాల డీలిమిటేషన్‌లో నెలకొన్న గందరగోళం
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

జీవో కాపీని చూపిస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, ఫిబ్రవరి 4: నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధికార పక్షమా.. ప్రతి పక్షమా... లేక అధికార అసమ్మతి పక్షమా అని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రశ్నించారు. పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సంపేట మున్సిపాలిటీలో గ్రామాల విలీనం ఏకపక్షంగా జరిగిందన్నారు. నర్సంపేట రూరల్ మండలం ఎంపీటీసీల డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తిగా లోప భూయిష్టంగా తయారైందని ఆరోపించారు. నిబంధనలను తుంగలో తొక్కి కాంగ్రెస్ పార్టీ సూచనలు, స్థానిక ఎమ్మెల్యే నిర్ణయం మేరకే అధికారులు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే ఇది ప్రభుత్వ నిర్ణయమని చెప్పడం దారుణమన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నర్సంపేట మండల పరిధిలోని పాతముగ్దంపురం గ్రామ పంచాయతీని ప్రజల కోరిక మేరకు ప్రత్యేక గెజిట్ తీసుకొచ్చి జీవో విడుదల చేసి గ్రామాన్ని చెన్నారావుపేట మండలంలో విలీనం చేసినట్లు గుర్తుచేశారు. ప్రజాపాలన అని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు గతంలో చెన్నారావుపేటలో అంతర్లీనమైన పాత ముగ్దంపురాన్ని నర్సంపేట మండలం గురిజాల ఎంపీటీసీ పరిధిలోకి తీసుకురావడం అన్యాయమన్నారు. రాజుపేటను మున్సిపాలిటీలో విలీనం చేస్తున్నట్లు గెజిట్ విడుదల చేసి, ఆ తర్వాత తప్పు తెలుసుకొని రద్దు చేస్తున్నట్లు మళ్లీ నోటిఫికేషన్ విడుదల చేయడంపై పెద్ది ధ్వజమెత్తారు. రాజుపేట శివారు దాటి కిలో మీటర్ దూరంలో ఉన్న ముత్తోజిపేటను మున్సిపాలిటీలో విలీనం చేస్తున్నట్లు నోటిఫికేషన్ విడుదల చేస్తూ మ్యాపింగ్ చేయడాన్ని తప్పుబట్టారు. నర్సంపేట నుంచి ముత్తోజిపేటకు రవాణా మార్గం ఎలా ఉందో ఎమ్మెల్యే దొంతి చెప్పాలని ప్రశ్నించారు.

అభిప్రాయ సేకరణ లేకుండానే విలీనం

ప్రజల అభిప్రాయాలు స్వీకరించకుండా, గ్రామసభలు నిర్వహించకుండా, రేషన్ షాపుల్లో ప్రజలు పెట్టిన సంతకాలను సేకరించి వారి ఆమోదంతో విలీనం చేస్తున్నట్లు ప్రకటించడం సరికాదని పెద్ది అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీని విస్తరించాలని ఎవరైనా అడిగారా అని ప్రశ్నించారు. గ్రామాల్లో ఉపాధిహామీ పథకానికి గండి కొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే దొంతికి అస్సలు పడదని, మరి అభివృద్ధికి నిధులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. విలీన గ్రామాల పరిధిలో ఉన్న వేలాది ఎకరాల అసైన్డ్ భూములపై కాంగ్రెస్ ముఠాల కన్ను పడిందని ఆరోపించారు. అందుకే ఈ గ్రామాల విలీన ప్రక్రియను తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. ఇంత పెద్ద ప్రక్రియ జరుగుతున్నా ఒక్కసారైనా ఎమ్మెల్యే, ప్రభుత్వం, మున్సిపల్ శాఖ మంత్రి, మున్సిపల్ అడ్మిషన్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు కలిసి సమీక్షించారా అని పెద్ది ప్రశ్నించారు.

డీలిమిటేషన్ ఎలా చేశారో చెప్పాలి

రూరల్ మండలంలో ఏడు ఎంపీటీసీలను ఏ ప్రాతిపదికన డీలిమిటేషన్ చేశారో కలెక్టర్, అధికారులు బాధ్యత వహించి సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ తరపున సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సమావేశంలో రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, నర్సంపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కోమండ్ల గోపాల్‌రెడ్డి, మోతె పద్మనాభరెడ్డి, బండి రమేశ్, నాగిశెట్టి ప్రసాద్, మచ్చిక నర్సయ్యగౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కొడారి రవన్న, మాజీ ఎంపీటీసీ భూక్యా వీరన్న, దేవోజు సదానందం, దేవోజు హేమంత్ పాల్గొన్నారు.

క్యాన్సర్‌కు అధునాతన వైద్య విధానం

- మంచి ఆహార అలవాట్ల వల్ల జయించొచ్చు
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సాయికుమార్
- క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ర్యాలీలు

కాశీబుగ్గ: క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు పండ్లు పంపిణీ చేస్తున్న న్యాయవాది సాయికుమార్

వరంగల్ చౌరస్తా: మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు

కాశీబుగ్గ/నర్సంపేట/దుగ్గొండి, ఫిబ్రవరి 4: క్యాన్సర్ వ్యాధి బారిన పడిన వారు భయపడాల్సిన పని లేదని, అధునాతన చికిత్స విధానం అందుబాటులోకి వచ్చిందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎం.సాయికుమార్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆరెపల్లిలోని ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి ఆహార అలవాట్లు, నిత్యం వాకింగ్ వల్ల క్యాన్సర్ మహమ్మారిని జయించొచ్చన్నారు. అనంతరం క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సాంబశివరావు, ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ అవినాష్ తిప్పని, సిబ్బంది, వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు. నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో బాలాజీ నర్సింగ్ కళాశాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు అవగాహన కల్పించారు. దుగ్గొండిలో పీహెచ్‌సీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీహెచ్‌వో సలోమి, హెఈవో సాంబయ్య, సంధ్యారాణి, సబిత, ఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు రజిత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

అవగాహనతో క్యాన్సర్‌ను జయించొచ్చు

వరంగల్‌చౌరస్తా: ప్రజలను చైతన్యవంతం చేయడం ద్వారా క్యాన్సర్‌పై ఉన్న భయాన్ని పోగొట్టి, ద్వారా జయించొచ్చని డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కార్యాలయంలో ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. క్యాన్సర్‌పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార అలవాట్లను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాశ్, డాక్టర్ మోహన్‌సింగ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అర్చన, డాక్టర్ రవీందర్, డాక్టర్ విజయ్‌కుమార్, సర్వేలెన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అతుల్ పాల్గొన్నారు.

ఆలయ భూమి కబ్జాకు యత్నంపై ఫిర్యాదు

సంగెం, ఫిబ్రవరి 4: పెద్దమ్మ గుడి భూమి కబ్జాకు యత్నించి, మొక్కలను ధ్వంసం చేసిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ముదిరాజ్ కుల స్తులు తెలిపారు. మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు గుడి నిర్మాణం చేపట్టి ఆ ఆవరణలో మొక్కలు నాటారు. కొత్వాల మంగతాయరమ్మ పట్టా భూమిని వారి కుటుంబ సభ్యుడు బాకరాజు చంద్రశేఖర్ పెద్దమ్మ గుడి కోసం ముదిరాజ్ కులస్తులకు రాసిచ్చారు. గుడి నిర్మాణం చేపట్టి మొక్కలు నాటారు. సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మొక్కలను ధ్వంసం చేశారు. గుడి భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామానికి చెందిన మేరుగు అనిల్ ఫంక్షన్ హాల్ కట్టుకుంటామని ఫోన్ చేసి బెదిరిస్తున్నాడని ఆరోపించారు. అతడితో ప్రాణహాని ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో నల్లబెల్లి మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు నీరటి రాజు, సంపత్, సారంగం, సమ్మయ్య, సూర్యయ్య, సతీశ్ ఉన్నారు.

'బీసీ జనాభా లెక్కల సేకరణ అనుమానాలు తీర్చాలి'

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 4: కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల జనాభా లెక్కల సేకరణలో వస్తున్న అనుమానాలను నివృత్తి చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాములు వెంకట్రాములు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శాసనసభలో చేసిన తీర్మానాన్ని కేంద్రానికి పంపించి, చేతులు దులుపుకుంటే బీసీలకు జరిగే ప్రయోజనం ఏమీ ఉండదన్నారు. బీసీ జనాభా 56.33 ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంచి, ఎన్నికలు నిర్వహించాలని, లేకుంట బీసీల విశ్వాసాన్ని కోలోతారని హెచ్చరించారు.

'తప్పుల తడకగా బీసీ జనగణన'

పర్వతగిరి, ఫిబ్రవరి 4: కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన బీసీ కుల గణన తప్పుల తడకగా ఉందని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టాపురం ఏకాంతంగౌడ్ ఒక ప్రకటనలో విమర్శించారు. జనాభా ప్రాతిపదికన బీసీల గణన సరిగా జరగలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జనాభా లెక్కల గణాంకాల ప్రకారం 60 శాతం ఉండగా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 47 శాతానికి తగ్గించి చూపించడం విచారకరమన్నారు. బీసీల రిజర్వేషన్లు కొల్లగొట్టడానికే ఈ ఎత్తుగడ అని ఆయన ధ్వజమెత్తారు.

బావిలో గుర్తు తెలియని మృతదేహం

కాశీబుగ్గ, ఫిబ్రవరి 4: వరంగల్ 3వ డివిజన్ ఆరెపల్లిలోని కెనాల్ పక్కన ఉన్న బావిలో గుర్తుతెలియని మృతదేహం లభించింది. స్థానికులు మంగళవారం ఎనుమాముల పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. బావి చుట్టూ చీకటి ఉండడంతో బుధవారం ఉదయం మృతదేహాన్ని బయటకు తీసి దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది.

ఆయుర్వేద వైద్యుడు మృతి

నెక్కొండ, జనవరి 4: మండలంలోని పనికర గ్రామానికి చెందిన ఆయుర్వేద వైద్యుడు రామసహాయం రాంరెడ్డి(75) సోమవారం రాత్రి మృతి చెందాడు. ఆయుర్వేద వైద్యంతో ఎంతోమందికి జాండిస్ నుంచి విముక్తి కలిగించిన వైద్యుడిగా రాంరెడ్డికి మంచి పేరు ఉంది. ఆయన మృతిపై పలువురు సంతాపం ప్రకటించారు.

వృద్ధుడి అదృశ్యం

సరియా(ఫైల్)

ఖానాపురం, ఫిబ్రవరి 4: మండలంలోని వేపచెట్టు తండాకు చెందిన భూక్యా సరియా(70) అదృశ్యమయ్యాడు. సరియా పది రోజుల క్రితం ఏపీలోని విజయవాడలో ఉన్న తన బంధువుల ఇంటికి వెళ్లాడు. తిరిగి స్వగ్రామానికి రైలులో వస్తుండగా మార్గమధ్యంలో అదృశ్యమయ్యాడు. చామన ఛాయ రంగులో ఉంటాడని, వినికిడి, దృష్టిలోపం ఉందని తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 98662 79418, 9866272646 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య

చెన్నారావుపేట, ఫిబ్రవరి 4: మద్యానికి బానిసై ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఉప్పరపల్లిలో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కొయ్యడి రాజు(40) మద్యానికి బానిసయ్యాడు. దీంతో జీవితంపై విరక్తి చెందిన అతడు సోమవారం ఇంట్లో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఈక్రమంలో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడి భార్య వాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై రాజేశ్‌రెడ్డి తెలిపారు.

మార్కెట్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ఆందోళన చేసిన వ్యాపారులు

ఆందోళన చేస్తున్న వ్యాపారులు

కాశీబుగ్గ, ఫిబ్రవరి 4: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని వ్యాపారులు, దడువాయిలు, గుమస్తాలు, హమాలీలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం గేట్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ముందుగా ఇటీవల మార్కెట్ ప్రాంగణంలో గుండెపోటుతో మృతి చెందిన లక్ష్మీసాయి ట్రేడర్స్ అడ్డి యజమాని కడారి సదానందంకు చాంబర్ అధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం నల్లబ్యాడ్జీలు ధరించి మార్కెట్ ప్రధాన కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో రెండు గంటలపాటు కాంటాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా చాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ పరిధిలో పారిశుధ్య పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. మార్కెట్ ప్రాంగణంలో అత్యవసర వైద్య చికిత్స కోసం వైద్యుడితో పాటు అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వైఫై లేకపోవడంతో పీఓఎస్ యంత్రాలు పని చేయడం లేదన్నారు. దీంతో కాంటాల నిర్వహణ ఆలస్యమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకూ దొంగల బెడద తీవ్రమవుతున్నదని అధికారులకు లిఖిత పూర్వకంగా తెలిపినట్లు చెప్పారు. వెంటనే స్పందించిన మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయితోపాటు కలెక్టర్ సత్యశారద చాంబర్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. మూడు రోజుల్లో సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో చాంబర్ ఉపాధ్యక్షుడు మొగిలి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి మడూరి వేదప్రకాశ్, సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, కోశాధికారి అల్లె సంపత్, అడ్డి, ఖరీదు వ్యాపారులు, కార్మికులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ డీపీఆర్ సమగ్రంగా ఉండాలి

బల్దియా కమిషనర్

మ్యాప్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, ఫిబ్రవరి 4: నగరంలో త్వరలో చేపట్టబోయే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ డీపీఆర్‌ను సమగ్ర సమాచారంతో రూపొందించాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో కన్సల్టెన్సీ ప్రధినిధులు, అధికారులతో యూజీడీ డీపీఆర్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకొని డీపీఆర్‌లో పొందుపర్చాలన్నారు. గ్రేటర్‌లోని ఎస్‌టీపీలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. సమావేశంలో బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఈఈలు రవికుమార్, శ్రీనివాస్, సంతోష్‌బాబు, మహేందర్, కన్సల్టెన్సీ ప్రతినిధి మనోజ్ అగర్వాల్ పాల్గొన్నారు.

'ముగ్దంపురాన్ని చెన్నారావుపేటలోనే కొనసాగించాలి'

కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 4: పాత ముగ్దంపురం గ్రామాన్ని చెన్నారావుపేటలో కొనసాగించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పాత ముగ్దంపురం గ్రామాన్ని నర్సంపేట మండలం గురిజాలలో కలపొద్దని కోరారు. గ్రామస్తుల కోరిక మేరకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గత ప్రభుత్వ హయాంలో చెన్నారావుపేట మండలంలో కలిపేందుకు ప్రత్యేక జీవో తెచ్చారని గుర్తుచేశారు. ప్రస్తుత నాయకులు గురిజాలలో కలిపేందుకు యత్నిస్తున్నారని, తాము వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. సమావేశంలో మాజీ సర్పంచ్ సుంకరి లావణ్య, సాంబయ్య, ఉప సర్పంచ్ మేకల సదయ్య, బీఆర్ఎస్ నాయకులు బషీర్, పోలెపల్లి రమేశ్, నాంపల్లి మల్లయ్య, సమ్మయ్య, అంకూస్, సుంకరి సురేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి రవి

బహుజన రాజ్యాధికారంతోనే న్యాయం

ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి

నర్సంపేట, ఫిబ్రవరి 4: బహుజన రాజ్యాధికారంతోనే అసమానతలు తొలగిపోతాయని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి అన్నారు. మాదన్నపేటలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం మంగళవారం జరిగింది. వర్గ, సామాజిక సిద్ధాంత ఆచరణ కోసం మార్క్స్, అంబేద్కర్ మార్గమే శరణ్యమన్నారు. వెంటనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రం బడ్జెట్ స